ప్రజాశక్తి
శుక్రవారం 11 జులై 2025
5
శ్రీ సత్యసాయి

సమావేశంలో మాట్లాడుతున్న కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్

కరువు నివారణకు శాశ్వత పరిష్కారం

కేంద్ర వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

రాయలసీమ జిల్లాలలో కరువు నివారణకు శాశ్వత పరిష్కారం కనుగొందామని కేంద్ర వ్యవసాయ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ పేర్కొన్నారు. గురువారం కలెక్టరేట్లో మినీ కాన్ఫరెన్స్ హాల్లో దక్షిణ ఆంధ్ర ప్రదేశ్ లోని కరువు పీడిత జిల్లాల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ డైరెక్టర్ ఢిల్లీ రావు, రాష్ట్ర హార్టికల్చర్ మరియు సిరికల్చర్ కమిషనర్ కె .శ్రీనివాసులు, జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్, అనంతపురం జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, సత్యసాయి జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, కర్నూల్ జాయింట్ కలెక్టర్ నవ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ దక్షిణ ఆంధ్రలోని జిల్లాలలో కరువును శాశ్వతంగా పరిష్కరించాలన్నదే తమ ఉద్దేశమన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాల అధికారులు కలిసికట్టుగా కూర్చుని ఆలోచించి కరువు నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలన్నది తగిన కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో గ్రామీణ అభివృద్ధి, ఉపాధి హామీ పథకం, వాటర్ షెడ్, తదితర పథకాల క్రింద ఎలాంటి చర్యలు తీసుకోవచ్చో తెలపాలని ఎలాంటి సహకారం కావాలన్నా కేంద్రం అందించడానికి సిద్ధంగా ఉందని చెప్పారు. ఆయా శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పథకాలు అమలతో పాటు కరువును ఎలా అధిగమించవచ్చునో కార్యాచరణ ప్రణాళిక తయారు చేయాలన్నారు. ప్రస్తుత పరిస్థితులలో ఎలాంటి సహాయం అందించాలి భవిష్యత్తులో ఏమి చేయాలి అనే అంశాలను వచ్చే పదేళ్లకు ఎలాంటి చర్యలు తీసుకోవాలి అనే దానిపై ప్రణాళికలు రూపొందించాలన్నారు. అధికారులు అందరూ కలిసికట్టుగా పనిచేయాలన్నారు. ఈ సందర్భంగా సత్యసాయి జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్ మాట్లాడుతూ, జిల్లాలో వ్యవసాయ అనుబంధ రంగాలు, ఉద్యానవన శాఖ పరిధిలో చేపడుతున్న కార్యక్రమాల గురించి వివరించారు. రాష్ట్ర ఉద్యానవన శాఖ సిరికల్చర్ కమిషనర్లు ఢిల్లీ రావు, కె. శ్రీనివాసులు మాట్లాడుతూ, రాయలసీమ జిల్లాలలో నెలకొన్న కరువు పరిస్థితి వివిధ పంటల సాగు వివరాలు నీటిపారుదల అంశాలు గురించి ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. బుందేల్‌ఖండ్ ప్రాంతం మాదిరిగా రాయలసీమ జిల్లాలకు కూడా ఆర్థిక సహాయం ప్రకటించాలని సీమ అభివృద్ధికి అవసరమైన సహకారం కేంద్రం అందించాలని కోరారు. ఈ సమావేశంలో రాయలసీమ జిల్లాల వ్యవసాయ ఉద్యాన అనుబంధ శాఖ అధికారులు శాస్త్రవేత్తలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

సత్యసాయి సమాధిని దర్శించుకున్న కేంద్ర మంత్రి :

మానవాళికి సత్యసాయి అందించిన సేవలు వెలకట్టలేని కేంద్ర గ్రామీణ అభివృద్ధి వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్ పేర్కొన్నారు. గురువారం ప్రశాంతి నిలయంలో నిర్వహించిన గురుపౌర్ణిమ వేడుకలకు ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర మంత్రి ఈ సందర్భంగా మాట్లాడుతూ, సమాజ అభివృద్ధిలో గురువుల పాత్ర ఎంతో ఉందన్నారు. సత్య సాయి కూడా గురువు లాంటి వారేనని ఆయన అందించిన మానవతా విలువలతో కూడిన బోధనలు మానవాళికి ఎంతో అవసరం అని అన్నారు. బాబా సేవలను ట్రస్టు సభ్యులు కొనసాగించడం పట్ల ఆయన ప్రశంసించారు. ఎన్ని సమస్యలు ఉన్నప్పటికీ పుట్టపర్తికి వచ్చి బాబా సమాధిని దర్శించుకున్న తర్వాత మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. సత్యసాయి అందిస్తున్న విద్యా సంస్థలు మానవతా విలువలకు ప్రాధాన్యం ఇస్తూ ప్రపంచంలోనే పేరుగాంచాయన్నారు. అలాగే లక్షల రూపాయల ఖరీదు చేసే వైద్యాన్ని ఇక్కడ సత్యసాయి వైద్య సేవలు ఉచితంగా అందించడం గొప్ప వరం అన్నారు. గురువులను స్మరించుకుంటూ గురు పౌర్ణమి వేడుకలు బాబా సమాధి చెంత జరుపుకోవడం అదృష్టంగా భావిస్తున్నామన్నారు.

కేంద్ర మంత్రితో పలు అంశాలపై చర్చించిన చంద్రబాబు

గురు పౌర్ణమి వేడుకలు సందర్భంగా ప్రశాంతి నిలయానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెంనాయుడు, రాష్ట్ర మంత్రి నారా లోకేష్ తో పాటు కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహన్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర మంత్రిని శాలువాలతో సన్మానించి వెంకటేశ్వర స్వామి చిత్రపటాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో మామిడి ఇతర పంటలకు సంబంధించిన సమస్యలను కేంద్ర మంత్రి దృష్టికి ముఖ్యమంత్రి తీసుకెళ్లారు. వ్యవసాయాన్ని రైతులను ఆదుకునేందుకు కేంద్రం తగు సహాయం అందించాలని కోరారు. స్పందించిన కేంద్ర మంత్రి కేంద్ర సహకారం ఎప్పుడూ ఉంటుందనితగిన కార్యకరణతో నివేదికను పంపితే తప్పకుండా పరిశీలించి చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రికి వివరించారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి చర్యలు

తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల ఆత్మీయ సమావేశంలో సిఎం చంద్రబాబు

ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, ఎంపీ, ఎమ్మెల్యే, కలెక్టర్, తదితరులు (ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు)

ప్రజాశక్తి - అనంతపురం ప్రతినిధి, కొత్తచెరువు

ప్రయివేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. మెగా పేరెంట్స్ కార్యక్రమానికి ముఖ్యమంత్రి సత్యసాయి విమానాశ్రయానికి గురువారం ఉదయం 9:30 కు చేరుకోగా. ఆయనకు మంత్రులు ఎమ్మెల్యేలు ఎంపీతో పాటు జిల్లా కలెక్టర్ ఘన స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన కొత్తచెరువులోని సత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలకు ఆయనతోపాటు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తదితరులు చేరుకున్నారు. రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించి విద్యార్థులతో వారి తల్లిదండ్రులతో పలు విషయాలను చర్చించారు. అనంతరం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులతో వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో ముఖాముఖి మాట్లాడారు. విద్యాభివృద్ధి, ప్రవర్తన, హాజరు, ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. బాగా చదువుకొని ముందుకు వెళ్లాలన్నారు. ఈ సందర్భంగా ఒకే కుటుంబానికి చెందిన పదో తరగతి ఏ సెక్షన్ కు చెందిన పి.రిహాన్ బాష, పి.జిగ్ను ప్రోగ్రెస్ కార్డులను పరిశీలించారు. వారి మార్కులను అడిగి తెలుసుకున్నారు. 8వ తరగతి బి సెక్షన్‌కు చేరుకొని అక్కడ విద్యార్థులతో ఉపాధ్యాయుడిగా మారి వనరులు అనే పాఠాన్ని బోధించారు. విద్యార్థులతోపాటు విద్యాశాఖ మంత్రి కూడా కూర్చొని ఆయన చెప్పే పాఠాన్ని విన్నారు. అనంతరం జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన ఆత్మీయ సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఈ పాఠశాల, కళాశాలను చూస్తుంటే ఆధునిక దేవాలయాలు గుర్తుకొస్తున్నాయన్నారు. ఈ పాఠశాల కళాశాల అభివృద్ధికి దాతల సహకారం మరువలేనిదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రెండవసారి ఈ మెగా పేరెంట్స్ మీటింగును 2 కోట్ల 28లక్షల మందితో 61130 పాఠశాలలో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులను ఒకే వేదిక మీదకు తీసుకురావడం విద్యను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. ప్రతి పేదవాడు చదువుకొని ఉన్నతమైన స్థానానికి రావాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇంట్లో ఎంతమంది చదువుకుంటున్న తల్లికి వందనం కింద ఒక్కొక్కరికి రూ. 15 వేల చొప్పున. రాష్ట్రవ్యాప్తంగా 67 లక్షల మందికి రూ. 8700 కోట్ల రూపాయలని అందజేయడం జరిగిందన్నారు. అలాగే విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణ పథకం కింద బ్యాగులను పుస్తకాలకు దుస్తులను అందజేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనాన్ని నాణ్యతగా అందించాలని ఉద్దేశంతో చిన్న బియ్యాన్ని ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు కూడా తమ పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి పర్యవేక్షించాలన్నారు. కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు వెళ్లి ప్రపంచ దేశాల్లో తెలుగువారి యొక్క కీర్తిని వ్యాపింపజేయాలన్నారు. మెగా డీఎస్సీని కూడా నిర్వహించామని ఎలాంటి అక్రమాలు లేకుండా బదిలీల కౌన్సిలింగ్ నిర్వహించామని చెప్పారు. ఇక్కడ అర్ధాంతరంగా ఆగిన ఇండోర్ స్టేడియానికి రెండు కోట్ల రూపాయలను తక్షణమే మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఆత్మీయ సమావేశంలో మాట్లాడిన వ విద్యార్థులు తల్లిదండ్రులను అభినందించి సన్మానం చేశారు. రాజకీయ నాయకుల కంటే విద్యార్థులు బాగా ప్రసంగించారన్నారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, మాట్లాడుతూ తను విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టినప్పటి నుండి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను బలోపేతం చేస్తున్నానన్నారు విద్యార్థులు ఏ స్థాయికి ఎదిగినా పాఠశాలను గురువులను గ్రామాన్ని మర్చిపోకూడదన్నారు. తల్లి పట్ల ప్రతి ఒక విద్యార్థి వినయ విధేయతలు కలిగి ఉండాలని చెప్పారు. ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాట్లాడుతూ పుట్టపర్తి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దాలని కోరారు. అనంతరం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనాలు చేశారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు బికె. పార్థసారథి, మాజీమంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్, రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ శివరామరాజు, జిల్లా కలెక్టర్ టిఎస్ చేతన్, జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఆర్డీవో సువర్ణ, డీఈవో కిష్ణప్ప, ఎంఇఒ జయచంద్ర, పాఠశాల హెచ్ఎం గోపాల్ , తదితరులు పాల్గొన్నారు.

స్థల దాతను సన్మానించిన ముఖ్యమంత్రి : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలకు రిటైర్డ్ ప్రిన్సిపల్ రామప్ప గతంలో స్థలాన్ని కొని ఇచ్చారు. దీనితో సత్యసాయి ట్రస్ట్ వారు ప్రభుత్వ కళాశాలను నిర్మించారు. ఎంతోమంది పేద విద్యార్థులు ఇక్కడ చదువుకొని ఉన్నత స్థానాలకు ఎదిగారు. ఈ నేపథ్యంలో మెగా పేరెంట్స్ సమావేశానికి విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, స్థలాన్ని ఇచ్చిన దాత కూతురు పివీ పార్వతమ్మ పి.వి సూర్యనారాయణను సత్కరించి అభినందనలు ఆయన తెలిపారు. ప్రతి గ్రామంలోనూ దాతలు ముందుకు వచ్చి విద్యాభివృద్ధికి తోడ్పాటును అందించాలన్నారు. అనంతరం వారి యొక్క యోగ క్షేమాలను ముఖ్యమంత్రి అడిగి తెలుసుకున్నారు. అలాగే సన్మాన దాతల కుమారుడు పి వి రాజుదేవ్ రూ. 5 లక్షల చెక్కును ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు అందజేశారు.

సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్న సిఎం

జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రశాంతి నిలయంలో సత్యసాయి మహా సమాధిని దర్శించుకున్నారు. గురువారం కొత్తచెరువు పర్యటన ముగించుకుని నేరుగా ప్రశాంతి నిలయానికి చేరుకున్నారు. గురు పౌర్ణమి సందర్భంగా రాష్ట్ర ఐటీ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చం నాయుడు, ఎంపీ బి. కె పార్థసారథి, ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారికి సత్యసాయి మేనేజింగ్ ట్రస్టీ ఆర్ జె రత్నాకర్, ట్రస్టు సభ్యులు స్వాగతం పలికారు. బాబా ఆశయాలను ట్రస్టు సేవలను కొనసాగించడం పట్ల అభినందనలు తెలిపారు. సత్యసాయి శతాబ్ది ఉత్సవాలు కొనసాగుతున్న సంక్షేమ ప్రాజెక్టులు ఆరోగ్యము విద్య గ్రామీణ అభివృద్ధిలో ట్రస్టు చేపడుతున్న వివిధ సేవా కార్యక్రమాల గురించి ఆర్ జె రత్నాకర్‌ను అడిగి తెలుసుకున్నారు. బాబా శత జయంతి ఉత్సవాలకు ప్రభుత్వం నుంచి తగిన సహకారం అందిస్తామని ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ట్రస్టు సభ్యులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు ఐ ఎస్ ఎన్ ప్రసాద్, వందిత శర్మ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులతో ముచ్చటిస్తున్న సిఎం చంద్రబాబు

విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేస్తున్న సిఎం చంద్రబాబు, మంత్రి లోకేష్

కళాశాల ఏర్పాటుకు స్థలం దానం చేసిన దాత కూతురును సన్మానిస్తున్న సిఎం

కల్తీ కల్లుతో ప్రాణాలకు ముప్పు

ఎక్సైజ్ సిఐ లక్ష్మీదుర్గయ్య

ప్రజాశక్తి - హిందూపురం

కల్తీ కల్లు తాగడం వల్ల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతుందని ఎక్సైజ్ సీఐ లక్ష్మీ దుర్గయ్య పేర్కొన్నారు. ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ నాగమద్దయ్య సూచనల మేరకు గురువారం ప్రొహిబిషన్, ఎక్సైజ్, స్టేషన్ పరిధిలోని హిందూపురం పట్టణం, హిందూపురం గ్రామీణంతో పాటు పరిగి, లేపాక్షి, చిలమత్తూరు మండలాల్లో కల్తీ కల్లు తాగడం వల్ల చోటుచేసుకునే అనర్థాల గురించి అవగాహన కల్పించారు. కల్లు దుకాణాల్లో కల్లు తాగే వారికి అవగాహన కల్పించి, కల్లు తాగడం వల్ల కలిగే అనారోగ్య, జీర్ణవ్యవస్థపై వాటి ప్రభావం, కల్లు మీద ప్రజలకు అవగాహన కల్పించినట్లు తెలిపారు. అలాగే కల్తీ కల్లు కలిగి ఉన్నా, విక్రయించినా, తయారు చేసినా కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు పృథ్వీరాజ్, ఫరూక్, నారాయణ స్వామి, హెడ్ కానిస్టేబుళ్లు నరసింహ, వెంకటేష్, రమణ, సతీష్, కానిస్టేబుళ్లు అంజి, సురేష్, రవీంద్ర, కుమార్, రంగధామ, శివ, సుధాకర్ రెడ్డి, ఉస్మాన్, విశాలాక్షి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాస్ఫూర్తితో మెలగాలి



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ రమేష్‌కుమార్

మున్సిపల్ ఛైర్మన్ డిఇ రమేష్ కుమార్

ప్రజాశక్తి - హిందూపురం

క్రీడాకారులు క్రీడా స్ఫూర్తితో మెలగాలని మున్సిపల్ ఛైర్మన్ డిఇ రమేష్ కుమార్, వన్ టౌన్ సీఐ రాజగోపాల్ నాయుడు పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ పరిధిలోని నింకంపల్లిలో హజ్ కమిటీ సభ్యులు డైమండ్ బాబా, టిడిపి నాయకులు ఫాజిల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రికెట్ టోర్నమెంట్‌ను వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ బ్యాటింగ్ చేసి టోర్నమెంట్ లో ప్రారంభించగా మున్సిపల్ చైర్మన్ క్రీడాకారులను పరిచయం చేసుకున్నారు. అనంతరం వారు మాట్లాడుతూ, యువకులు చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సరైన మార్గంలో పయనించాలన్నారు. ప్రతి యువకుడు తనకు ఆసక్తి ఉన్న ఏదో ఒక క్రీడలో ప్రావీణ్యం పెంచుకొని ముందుకెళ్లాలన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృఢత్వం కూడా ఉంటుందని తెలిపారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని, వాటిని పరిగణనలోకి తీసుకోకుండా క్రీడా స్ఫూర్తితో మెలగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాఘవేంద్ర, టిడిపి పట్టణ అధ్యక్షులు వెంకటేష్, నాయకులు చంద్రమోహన్, జబీవుల్లా తదితరులు పాల్గొన్నారు.

మండలమీట్ 30 నిమిషాల ముచ్చటే...

ప్రజాశక్తి-చిలమత్తూరు

అందరు వచ్చారా...! టీ తాగారా...! బిస్కెట్ తిన్నారా... సంతకాలు పెట్టారా...! ఇంక మీరు వెళ్లొచ్చు... ఇదీ చిలమత్తూరు మండల మీట్ తీరు. ఇటు ఎంపీడీవో అటు ఎంపిపి ఇద్దరు తీరు వివాదాస్పదమే. నిబంధన ఉంది కాబట్టి మండల మీట్.. ఇక్కడ ప్రజా సమస్యలు చర్చించబడవు. ఏ ప్రాంతానికి ఏం కావాలి. ఇంత వరకూ ఏం జరిగింది మాట్లాడుకోవడాలు ఉండవు. ప్రణాళికలు ఉండవు. సర్వసభ్య సమావేశంలో తమ సమస్యలకు పరిష్కారం దొరుకుతుందనుకున్న మండల ప్రజలకు నిరాశే మిగిలింది. ప్రతి 3 నెలలకు ఓ సారి జరిగే మండల సర్వసభ్య సమావేశం అభాసుపాలవుతోంది. గత సమావేశాల్లో సభ దృష్టికి తీసుకువచ్చిన సమస్యల గురించి అతీగతీ లేదు. ప్రజాప్రతినిధులు సభకు అలా వచ్చి సంతకాలు చేశారు. 10 నిమిషాల తర్వాత ఒక్కొక్కరుగా సభ నుంచి జారుకున్నారు. ఇక ప్రజా సమస్యలపై గొంతెత్తే వారు కరువయ్యారు. గురువారం జరిగిన మండల సర్వసభ్య సమావేశం తీరు ఇది. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ పురుషోత్తంరెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. మండలంలో ఎన్నో సమస్యలు ఉన్నా ఏ ఒక్క సమస్యపైనా చర్చించకుండానే సమావేశాన్ని ముగించేశారు. సమావేశానికి హాజరైన ప్రజాప్రతినిధులు టీ తాగి, బిస్కట్లు తిని వెళ్లిపోయారే తప్ప, ప్రజల సమస్యలపై మాట్లాడేందుకు ఏమాత్రం ఆసక్తి చూపలేదని తెలుస్తోంది. మండలంలోని పలు గ్రామాల్లో వీధి లైట్లు లేకపోవడం, డ్రెయినేజీ సమస్యలు, తదితర సమస్యలు తీవ్రంగా ఉన్నా వాటిపై చర్చించకుండానే ముగించడం గమనార్హం.

సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ పురుషోత్తంరెడ్డి

చిరువ్యాపారులకు తోపుడుబండ్లు పంపిణీ

ప్రజాశక్తి-పెనుకొండ

సుపరిపాలనే కూటమి ప్రభుత్వ ధ్యేయమని మంత్రి సవిత తెలిపారు. మండలంలోని వెంకట రెడ్డిపల్లిలో గురువారం సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఇందులో మంత్రి పాల్గొని ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు, రాష్ట్ర అభివృద్ధికి జరుగుతున్న కృషిని వివరించారు. చంద్రబాబు ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో అందిస్తోందన్నారు. రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు దూసుకుపోతోందన్నారు. అనంతరం 2వ వార్డు కౌన్సిలర్ గిరి 10 మంది చిరు వ్యాపారులకు మంత్రి చేతుల మీదుగా తోపుడు బండ్లను ఉచితంగా పంపిణీ చేశారు. కార్యక్రమంలో దత్తరెడ్డి, మాజీ సర్పంచి గోపాల్, రియాజ్, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రి చొరవతో తాగునీటి సమస్య పరిష్కారం

మంత్రి సవిత చొరవతో మండలంలోని కోనాపురం గ్రామంలో తాగునీటి పరిష్కారమైంది. ఆ గ్రామంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని గ్రామస్తులు మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో స్పందించిన మంత్రి రూ.7 లక్షలు మంజూరు చేశారు. ఆ నిధులతో నూతన బోర్‌వెల్, పైప్‌లైన్, విద్యుత్ సౌకర్యం ఏర్పాటుచేసి గ్రామంలో తాగునీటి సమస్యను పరిష్కరించారు. గురువారం సీనియర్ టిడిపి నాయకులు వెంకటేశ్వరరావు, కమిషనర్ సతీష్ కుమార్ మోటార్ ఆన్ చేసి తాగునీటి కొళాయి లను ప్రారంభించారు. కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు శ్రీరాములు, రమణమ్మ, రామలింగ, త్రివేంద్ర, బాబుల్‌రెడ్డి, చంద్రకాంతమ్మ, నారాయణనాయక్, సాయిప్రసాద్, కార్యకర్తలు పాల్గొన్నారు.

చిరువ్యాపారికి తోపుడు బండిని అందజేస్తున్న మంత్రి సవిత

విద్యాభ్యాసంపై ప్రత్యేక దృష్టిసారించాలి

ప్రజాశక్తి - హిందూపురం

పిల్లల విద్యాభ్యాసం పై తల్లిదండ్రులు ప్రత్యేక దృష్టి సారించాలని పాంచజన్య బ్రిలియంట్స్ పాఠశాల అధ్యక్షులు పిఎస్. శ్రీనివాసులు, కరస్పాండెంట్ నందకుమార్, ఆరోగ్య కార్యదర్శి పేర్కొన్నారు. గురువారం పాఠశాలల తల్లికి వందనం, తల్లిదండ్రుల సమావేశాన్ని నిర్వహించారు. పాఠశాల అధ్యక్షులు పిఎస్. శ్రీనివాసులు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరికి తొలి గురువు తల్లి అని, ఆ తర్వాత స్థానం ఉపాధ్యాయుడిది అని అన్నారు. తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కలిసి చర్చించుకుని విద్యార్థుల సామర్థ్యాన్ని పెంచాలన్నదే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని అన్నారు. ఇందులో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులకు మ్యూజికల్ చైర్స్, టగ్ ఆఫ్ వార్ వంటి పోటీలను నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం గాయత్రి, ఎఒ భాస్కర్, సూపరింటెండెంట్ విజయేంద్ర, ఎహెచ్ఎంలు శశికళ, సతీష్ కుమార్, షేక్ అబ్దుల్ రజాక్ తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న పాంచజన్య శ్రీనివాసులు

ఆర్థిక, ఆరోగ్య భద్రతతో కూడిన విద్యే లక్ష్యం : మంత్రి

ప్రజాశక్తి-పెనుకొండ

ఆర్థిక, ఆరోగ్య భద్రతతో కూడిన నాణ్యమైన విద్యను అందించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర మంత్రి ఎస్.సవిత స్పష్టం చేశారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం మెగా పీటీఎం 2.0 నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ విద్య అందరికీ అందుబాటులో ఉండేలా సిఎం చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ నేతృత్వంలో విద్యా వ్యవస్థలో పెనుమార్పులు తీసుకొచ్చారన్నారు. త్వరలో రెండో విడత తల్లికి వందనం నిధులు విద్యార్థుల తల్లుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు తెలిపారు. బడుల బంగారు భవిష్యత్తుకు బాటలు వేసేలా మెగా పిటిఎం నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థుల ప్రగతి, అభ్యసన సామర్థ్యాల పెంపుపై ఈ సమావేశంలో చర్చిస్తున్నామన్నారు. పిల్లలకు విద్య ఎంత ముఖ్యమో క్రమశిక్షణ అంతకంటే ప్రధానమని, ప్రతి తల్లిదండ్రులు రోజూ రెండు, మూడు గంటలు పిల్లలతో గడపాలన్నారు. డ్రగ్స్, ఇతర మత్తు పదార్థాలకు పిల్లలను దూరంగా ఉంచాలని సూచించారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌పై అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులు సెల్‌ఫోన్‌కు దూరంగా ఉండాలని, అవసరం మేరకే టెక్నాలజీని వాడుకోవాలని సూచించారు. కార్పొరేట్ విద్యా సంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు, హాస్టళ్లలో సౌకర్యాలు, నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. టెన్త్, ఇంటర్‌లో కూడా ఎంజెపి, కెజిబివి విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ చాటారన్నారు. విద్యార్థులకు పర్యావరణంపై అవగాహన కల్పిస్తూ ప్రతి విద్యార్థి చేత తమ తల్లి పేరు మీద మొక్క నాటిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు గ్రీన్ పాస్ పోర్టులు అందజేస్తున్నామన్నారు. ప్రతి విద్యార్థి తాము నాటిన మొక్కను మూడేళ్ల పాటు సంరక్షించాల్సి ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థుల తల్లులతో మంత్రి సవిత ముచ్చటించారు. విద్యార్థులు తమ తల్లుల పాదాలు కడిగి దీవెనలు పొందారు. నెల రోజుల విద్యార్థుల ప్రగతికి సంబంధించిన ప్రొగ్రెస్ కార్డులను తల్లిదండ్రులకు ఉపాధ్యాయ సిబ్బంది అందజేశారు. కార్యక్రమంలో కమిషనర్ సతీష్‌కుమార్, తహశీల్దార్ స్వాతి, ఎంపిడిఒ నరేష్‌కృష్ణ, నాయకులు నారాయణ స్వామి, పట్టణ, మండల కన్వీనర్ శ్రీరాములు, ఈశ్వర్‌ప్రసాద్, జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపక సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని రాంపురం వద్ద ఉన్న ఎంజెపి పాఠశాలలో నిర్వహించిన మెగా పేరెంట్స్ టీచర్స్ కార్యక్రమంలో మంత్రి సవిత పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తల్లులకు పాదాభివందనం చేస్తున్న విద్యార్థులు, చిత్రంలో మంత్రి సవిత

మండల సమావేశం నేటికి వాయిదా

గౌరవ వేతనాలు, బిల్లులు ఇవ్వలేదని సభ్యుల బాయ్‌కాట్

ప్రజాశక్తి-రొద్దం

మండల సర్వసభ్య సమావేశం మరోసారి వాయిదా పడింది. 3 నెలల క్రితం కూడా సర్వసభ్య సమావేశం వాయిదా పడిన విషయం తెలిసిందే. అయితే ఈ మారు సర్వసభ్య సమావేశం సజావుగా సాగుతుందని అనుకొంటే శుక్రవారానికి వాయిదా పడడం గమనార్హం. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో గురువారం సర్వసభ్య సమావేశం నిర్వహించగా ఉదయం 11 గంటల వరకూ ఎంపీటీసీలు, సర్పంచులు చాలా తక్కువ సంఖ్యలో హాజరయ్యారు. ఆ తర్వాత ఎంపీపీ, జడ్పిటిసి, వైస్ ఎంపీపీ, కొందరు సర్పంచులు, ఎంపీటీసీలు హాజరవగా ఎంపీడీవో రామ్‌కుమార్ సమావేశాన్ని ప్రారంభించారు. అయితే బకాయి గౌరవ వేతనాలపై ఎంపీటీసీలకు నిలదీయగా ఆయన బిల్లులు పెట్టామన్నారు. దీంతో ఎంపిటిసిలు ఆసహనం వ్యక్తం చేస్తూ గత సమావేశంలో కూడా ఇలానే తెలిపారు.. గౌరవ వేతనం ఇచ్చే వరకూ సమావేశానికి హాజరుకామని బాయ్ కట్ చేసి బయటకు వెళ్లిపోయారు. వారు విలేకరులతో మాట్లాడుతూ 18 నెలల గౌరవ వేతనం బకాయి ఉందన్నారు. వైసిపి ఎంపీటీసీలకు బిల్లులు ఇవ్వలేదనిన్నారు. ఎంపీపీ గంగమ్మ, ఎంపీడీవో ఎంపీపీ నిధులు రూ. 20 లక్షల ఉన్నాయని గతంలో తెలిపి నేడు సమావేశంలో ఎంపీపీ నిధులు లేవని చెబుతున్నారని, దీంతో సమావేశాన్ని బాయ్ కాట్ చేస్తున్నట్లు తెలిపారు. అధికారులు సర్వసభ్య సమావేశానికి సరైన సమాచారం ఇవ్వడం లేదని జడ్పిటిసి పద్మఅక్కులప్ప మండిపడ్డారు. వీటిపై ఎంపీడీవోను వివరణ కోరగా సమావేశాన్ని శుక్రవారం 11 గంటలకు వాయిదా వేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ గంగమ్మ, జడ్పిటిసి పద్మఅక్కులప్ప, వైస్ ఎంపీపీ, సర్పంచులు, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

సమావేశాన్ని బాయ్ కాట్ చేసి నిరసన వ్యక్తం చేస్తున్న వైసిపి ఎంపిటిసి సభ్యులు

విద్యా వ్యవస్థలో నూతన అధ్యాయానికి శ్రీకారం

ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

ప్రజాశక్తి-కదిరి టౌన్

కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో విద్యావ్యవస్థలో నూతన అధ్యాయానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. పట్టణంలోని వేమన ఉన్నత పాఠశాలలో గురువారం నిర్వహించిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేసి విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తుంద న్నారు. గతంలా కాకుండా ప్రతి విద్యార్థికి తల్లికి వందనం ఇచ్చిందన్నారు. విద్యార్థులకు యూనిఫాం, షూస్, సాక్స్, పాఠ్య, నోట్ పుస్తకాలు, మధ్యాహ్న భోజనం, తదితర సౌకర్యాలు కల్పిస్తుంద న్నారు. విద్యార్థులు వీటిని సద్వినియోగం చేసుకుని బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. సమా వేశంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ కెఎస్. దిల్షాదున్నిసాబహావుద్దీన్, హెచ్‌ఎం లియాకత్‌అలీ, కౌన్సిలర్లు కిన్నెర కళ్యాణ్ కుమార్, సిఎ.ఇస్మాయిల్, షానవాజ్, టిడిపి నాయకులు గంగయ్యానాయుడు, రాజేంద్ర నాయుడు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

సమావేశంలో ఎమ్మెల్యేను సన్మానిస్తున్న నాయకులు

పరిమితికి మించి విద్యార్థులను తరలిస్తున్న బస్సు

'విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం'

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

పట్టణంలోని యశోద పాఠశాల యాజమాన్యం విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం ఆడుతోందని బహుజన సమాజ్ పార్టీ ధర్మవరం ఇన్‌ఛార్జి సాకే వినయ్ మండిపడ్డారు. పట్టణంలో గురువారం ఆయన మాట్లాడుతూ ఆ పాఠశాల యాజమాన్యం విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి వేలాది రూపాయల బస్సు ఫీజులు వసూలు చేస్తూ కండిషన్‌లో లేని బస్సులు నడుపుతుందన్నారు. అలాగే బస్సులో సీట్ల సామర్థ్యాని కంటే రెట్టింపు సంఖ్యలో విద్యార్థులను ఎక్కించి రాకపోకలు సాగిస్తుందన్నారు. కావున విద్య, రెవెన్యూ, ఆర్‌టిఏ శాఖల అధికారులు తక్షణమే ఆ పాఠశాల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నాణ్యమైన విద్యనందించడమే ప్రభుత్వ ధ్యేయం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మడకశిర

విద్యార్థుల సంక్షేమం, నాణ్యమైన విద్యను అందించడమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే ఎమ్మెస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి తెలిపారు. స్థానిక మహాత్మగాంధీ జ్యోతిబా పూలే బాలికల పాఠశాల, పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో గురువారం మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్ నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా హాజరైన ఎమ్మెల్యే రాజు, గుండుమల తిప్పేస్వామి మాట్లాడుతూ సిఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ప్రభుత్వ పాఠశాలలు, విద్యార్థుల అభివృద్ధికి విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు తీసుకొస్తున్నా రన్నారు. విద్యార్థులు ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించుకొని భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌మూర్తి, ఎంఇఒలు, కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, టిడిపి మండల కన్వీనర్లు, మార్కెట్ యార్డ్ ఛైర్మన్, కౌన్సిలర్లు, టిడిపి నాయకులు పాల్గొన్నారు. అంతకుముందు గురుపౌర్ణమి సందర్భంగా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు, గుండుమలతో కలిసి బాబా ఆలయాన్ని సందర్శించారు.

బాబాను దర్శించుకున్న ఎమ్మెల్యే, నాయకులు

రేపు మందకృష్ణకు సన్మానం

ప్రజాశక్తి-కదిరి టౌన్

పద్మశ్రీ మందకృష్ణ మాదిగను ఈ నెల 12వ తేదీ తాడేపల్లి పట్టణంలో ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఉద్యోగుల వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సన్మానిస్తున్నట్లు మాదిగ ఉద్యోగుల సమాఖ్య జిల్లా అధ్యక్షులు జి.నాగేంద్రనాథ్ తెలిపారు. కావున జిల్లా నుంచి ఎస్సీ, ఎస్టీ గెజిటెడ్ ఉద్యోగులు, వివిధ శాఖల ప్రభుత్వ ఉద్యోగులు, ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివెళ్లి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనాథ్, విద్యార్థులు మురళి, జయంత్, గౌతమ్, నందు, తదితరులు పాల్గొన్నారు

ప్రతి విద్యార్థి విజయమే ప్రభుత్వానికి ముఖ్యం

ప్రజాశక్తి-ధర్మవరం

రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి విద్యార్థి విజయమే ప్రభుత్వానికి ముఖ్యమని నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ పేర్కొన్నారు. పట్టణంలోని గుట్టకిందపల్లి మోడల్ స్కూల్‌లో గురువారం జరిగిన మెగా పీటీఎం 2.0 కార్యక్రమంలో శ్రీరామ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. తరగతి గదులను పరిశీలించి సౌకర్యాలపై ఉపాధ్యాయులను కూడా తెలుసుకున్నారు. కార్యక్రమంలో వన్ టౌన్ సిఐ నాగేంద్రప్రసాద్, ఎంఇఒలు గోపాల్ నాయక్, రాజేశ్వరిదేవి, టిడిపి నాయకులు సందా రాఘవ, మహేష్ చౌదరి, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. శ్రీరామ్ మాట్లాడుతూ స్వార్థం లేకుండా మన భవిష్యత్తు గురించి ఆలోచించేది, మనం బాగుండాలని కోరుకునేది, తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు మాత్రమే అన్నారు. విద్యార్థులకు మొక్కలు పంపిణీ చేసి గ్రీన్ పాస్ పోర్టులు అందజేశారు. ఈ మొక్కలను మన అమ్మలాగా చూసుకోవాలని సూచించారు. ఆ వివరాలన్నీ గ్రీన్ పాస్ పోర్ట్ బుక్‌లో ఉంటాయన్నారు. కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ సరస్వతి, సిబ్బంది, టిడిపి నాయకులు పరిసే సుధాకర్, కమతం కాటమయ్య, నాగూర్ హుస్సేన్, అశోక్‌కుమార్, దాసరి నాగేంద్ర, జింకా పురుషోత్తం, ఫణికుమార్, రహీం పాల్గొన్నారు.

మొక్కలు, గ్రీన్ పాస్‌పోర్టులు అందజేస్తున్న పరిటాల శ్రీరామ్

రేపు వైసిపి విస్తృత స్థాయి సమావేశం

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

పట్టణంలోని గాంధీనగర్‌లో ఉన్న శ్రీమారుతి రాఘవేంద్ర స్వామి కళ్యాణ మండపంలో ఈ నెల 12వ తేదీ ఉదయం 10 గంటలకు వైసిపి విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి గురువారం ఓ తెలిపారు. ఈ సమావేశానికి నియోజకవర్గంలోని పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, అన్ని గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తప్పక హాజరై విజయవంతం చేయాలని కోరారు.

విద్యతోనే దేశాభివృద్ధి సాధ్యం

ప్రజాశక్తి-కదిరి టౌన్

ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో బాగా చదివి ఉన్నత స్థాయిలో స్థిరపడినప్పుడే దేశాభివృద్ధి సాధ్యమని కదిరి మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ వరప్రసాద్ పేర్కొన్నారు. కదిరి రూరల్ పరిధిలోని ఎరుకలవాండ్ల పల్లి సమీపంలో ఉన్న హరీష్ పాఠశాలలో గురువారం మెగా పేరెంట్స్-టీచర్స్ మీటింగ్(పిటిఎం) 2.0 నిర్వహించారు. ముఖ్య అతిథులుగా ఎంవిఐతో పాటు చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సివి. మదన్ కుమార్, టిడిపి నాయకులు కుపేంద్రరెడ్డి, యర్రదొడ్డి పంచాయతీ కార్యదర్శి రాజశ్రీ, కదిరి సచివాలయం మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్మెంట్ వార్డు అమినిటీస్ సెక్రటరీ బాలాజీ నాయక్ పాల్గొన్నారు. వారు విద్యార్థులకు పలు విషయాలను వివరించారు. అంతకుముందు విద్యార్థులు తల్లుల పాదాలను నీటితో కడిగి, పసుపు, కుంకుమ పూసి వారి ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం తల్లులకు మ్యూజికల్ ఛైర్స్, తండ్రులకు తాడులాగే పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో అనంతరం ప్రిన్సిపల్ ఎంఎస్.కిరణ్, ఉపాధ్యాయ బృందం, సిబ్బంది, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బదిలీ ఉపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి-ఓబుళదేవరచెరువు

మండలంలోని డబరువారిపల్లి ప్రాథమిక పాఠశాల నుంచి బదిలీపై అమరాపురం పాఠశాలకు వెళ్లిన ఉపాధ్యాయుడు కె.నాగరాజును గురువారం ఆ పాఠశాలలో ఘనంగా సన్మానించారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ నాగరాజు పాఠశాల, విద్యార్థుల అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొనియాడారు. విద్యార్థులకు పలుమార్లు ఉచితంగా విద్యా సామగ్రి అందించారని హెచ్‌ఎం చంద్రమౌళి పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు సహబ్రినాబాను, నాయకులు శివారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, వెంకటశివారెడ్డి, వెంకటరంగారెడ్డి, నారాయణరెడ్డి, అంగన్వాడీ కార్యకర్త మణిమాల, ఎస్ఎంసి ఛైర్మన్ చంద్ర మహేష్, తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని గౌనిపల్లి గ్రామ జడ్పీ హైస్కూల్‌లో హెచ్‌ఎం పి. విజయమ్మ ఆధ్వర్యంలో పిటిఎం సమావేశం నిర్వహించారు. సమావేశంలో పూర్వ విద్యా ర్థులు మల్లెల రమేష్, అశ్విని, వహీదాలను శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నరు.


ఉపాధ్యాయుడు కె.నాగరాజును సన్మానిస్తున్న గ్రామస్తులు

సిఎం చంద్రబాబుకు వినతుల వెల్లువ

ప్రజాశక్తి-కొత్తచెరువు రూరల్

కొత్తచెరువు పర్యటనకు వచ్చిన సిఎం చంద్రబాబుకు వినతులు వెల్లువెత్తాయి. అందులో భాగంగా పుట్టపర్తి నియోజకవర్గ అభివృద్ధికి తగిన నిధులు విడుదల చేయాలని కోరుతూ ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి పుట్టపర్తి ఎయిర్‌పోర్ట్‌లో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్‌రెడ్డితో కలిసి సిఎం చంద్రబాబును కలిసి విన్నవించారు. సత్యసాయి బాబా శత జయంతి సందర్భంగా పుట్టపర్తి అభివృద్ధికి, కొత్తచెరువు ప్రభుత్వ పాఠశాల మైదానంలో ఇండోర్ స్టేడియం, బుక్కపట్నంలో డిగ్రీ కళాశాల, ఎంజెపి బాలికల వసతి గృహం, కొత్తచెరువు, బుక్కపట్నం, పుట్టపర్తి కేంద్రంగా రింగ్ రోడ్డు నిర్మాణ పనులకు నిధులివ్వాలని కోరారు. పుట్టపర్తిలో స్టేడియం, జిల్లాస్థాయి ఆర్టీసీ బస్టాండ్ ఏర్పాటు చేయాలని, హంద్రీనీవా 9వ ప్యాకేజీలో పెద్దకమ్మవారిపల్లి భూ నిర్వా సిత రైతులకు, బుక్కపట్నం చెరువు కింద ముంపు రైతులకు పరిహారం, ఓడి చెరువులో పిహెచ్‌సిని సిహెచ్‌సిగా మార్పు చేసి నూతన భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని కోరారు. పుట్టపర్తి నియోజకవర్గాన్ని హార్టికల్చర్ హబ్‌గా గుర్తించి దానిమ్మ, మామిడి, అరటి, చీని పండ్ల తోటల రైతులకు ప్రత్యేక రాయితీ ఇచ్చి మార్కెట్ సౌకర్యం కల్పించాలని విన్నవించారు.

విమానాశ్రయంలో చంద్రబాబును కలిసిన ఎమ్మెల్యేలు

పాత్రికేయుల సమస్యలపై..

పుట్టపర్తి రూరల్ : విమానాశ్రయం వద్ద ఎపిడబ్ల్యుజెఎఫ్ జిల్లా నాయకులు సిఎం చంద్రబాబును కలిసి జిల్లాలో పాత్రికేయుల సమస్యలను వివరించారు. పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రం సమర్పిచారు. కొత్త అక్రిడిటేషన్ల మంజూరు, 3 సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాల కేటాయింపు, పెన్షన్, ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం, ఉద్యోగ భద్రత, జర్నలిస్టుల హౌసింగ్ కార్పొరేషన్ ఏర్పాటు, సంక్షేమ కోసం ప్రత్యేక నిధులు, మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలను ఆదుకోవాలని కోరగా సిఎం సానుకూలంగా స్పందించినట్లు వారు తెలిపారున. వినతి ఇచ్చిన వారిలో పి.శ్రీనివాసులు, బసయ్య, మహేష్, నాగార్జున వారితో పాటు నాయకులు సాయిప్రసాద్, రవిశంకర్, తదితరులు పాల్గొన్నారు.

బలిజలను బిసి జాబితాలో చేర్చాలని..

పుట్టపర్తి క్రైమ్ : రాష్ట్రంలో బలిజ సామాజిక వర్గం ప్రజలు ఎక్కువగా ఉన్నారని, వారి స్థితిగతులు చాలా దుర్భరంగా ఉన్నాయని వారిని బిసి జాబితాలో చేర్చాలని కోరుతూ ఆ సంఘం నాయకులు సిఎం చంద్రబాబుకు వినతిపత్రం సమర్పించారు. టిడిపి ఆవిర్భావం నుంచి పార్టీ కోసం పనిచేస్తున్న సీనియర్ బలిజ నాయకులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని కోరారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో చింతా దామోదర్, మల్లికార్జున, సుధాకర్, తదితరులు ఉన్నారు.

పార్టీ కోసం కష్టపడిన వారికి న్యాయం చేయాలని

పార్టీ కోసం కష్టపడిన నాయకులకు నామినేటెడ్ పదవులు కల్పించి న్యాయం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి సామకోటి ఆదినారాయణ విన్నవించారు.

జిల్లా యూనిట్‌గా ఎస్సీ వర్గీకరణ చేయాలని..

ఎస్సీ వర్గీకరణ రాష్ట్ర యూనిట్‌గా తీసుకున్నందున ఉమ్మడి అనంతపురం జిల్లాలో మాదిగలు తీవ్రంగా నష్టపోవాల్సి వస్తుందని జిల్లా యూనిట్‌గా వర్గీకరణ చేయాలని రాష్ట్ర మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ బేకరీ గంగాధర్ సిఎం చంద్రబాబుకు విన్నవించారు. అలాగే పుట్టపర్తిలో అంబేద్కర్ గురుకుల జూనియర్ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, లెదర్ పరిశ్రమ నెలకొల్పి మాదిగ యువతకు శిక్షణ ఇచ్చి చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పించాలని కోరారు. పుట్టపర్తిలో అంబేద్కర్ భవన్ నిర్మాణానికి స్థలం మంజూరు చేసి భవన నిర్మాణం చేపట్టాలని విన్నవించారు. నిరుద్యోగులకు ఎపిఐఐసి ద్వారా ప్రభుత్వమే భూమి కొనుగోలు చేసి పరిశ్రమలకు రాయితీలు కల్పించి యువత పారిశ్రామికవేత్తలుగా ఎదిగేందుకు సహకారం అందించాలని కోరారు.

సంప్రదాయ కళలు, కళాకారులను ప్రోత్సహిస్తాం : మంత్రి

ప్రజాశక్తి-ధర్మవరం రూరల్

సంప్రదాయ కళలు, కళాకారులను ఎన్‌డిఎ కూటమి ప్రభుత్వం నిరంతరం ప్రోత్సహిస్తుందని మంత్రి సత్యకుమార్‌యాదవ్ తెలిపారు. మంత్రి గురువారం మండలంలోని నిమ్మలకుంట గ్రామంలో పర్యటించారు. తోలుబొమ్మల కళలో అజరామర కీర్తి సంపాదించిన పద్మశ్రీ అవార్డు గ్రహీత దళవాయి చలపతిరావుని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. చలపతిరావుని శాలువాతో సత్కరించారు. ఆయన జీవితంలో తోలుబొమ్మల కళను కాపాడేందుకు చేసిన సేవలను కొనియాడారు. నిమ్మలకుంట గ్రామాన్ని తోలు బొమ్మల గ్రామంగా గుర్తిస్తూ, చలపతిరావుని గ్రామ సాంస్కృతిక ప్రతీకగా గుర్తించారు. దళవాయి చలపతిరావు కళా నైపుణ్యాన్ని ప్రశంసించారు. మంత్రి మాట్లాడుతూ దళవాయి చలపతిరావు కళాకారుడే కాదు, మన సంస్కృతికి వారసుడు, భవిష్యత్ తరాల కోసం సజీవంగా ఉంచే బ్రాండ్ అంబాసిడర్ అన్నారు. ఆయన వంటి వారు మన మట్టికే గర్వకారణం అన్నారు. మంత్రి వెంట నాయకులు చంద్ర, భూషణ, ఓబులేష్, నబిరసూల్, శ్యామ్‌రావు, గిర్రాజు నగేష్, రాజారెడ్డి, రాజు, లక్ష్మీనారాయణ, కొండయ్య, తదితరులు ఉన్నారు.

కబడ్డీ క్రీడాకారునికి మంత్రి అభినందనలు

గొట్లూరు గ్రామానికి చెందిన వేటూరి పోతులయ్య, వేటూరి ధనమ్మ దంపతుల కుమారుడు వి.పవన్ హైదరాబాద్‌లోని స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా కబడ్డీ ట్రైనింగ్ అకాడమీకి ఎంపిక కావడం హర్షణీయమని మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. మంత్రి పట్టణంలోని తన కార్యాలయంలో పవన్, కోచ్ పృథ్వీలను అభినందించారు. మంత్రి మాట్లాడుతూ స్థానిక ఆర్డీటీ క్రీడా మైదానంలో మూడేళ్లుగా కబడ్డీలో శిక్షణ పొందిన పవన్ రెండు సార్లు జాతీయ స్థాయిలో రాష్ట్రానికి ప్రాతినిధ్యం వహించడం, ఇప్పుడు అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన సాయి అకాడమీలో స్థానం సాధించడం ఎపికి గర్వకారణం అన్నారు. యువ ప్రతిభావంతుల ఎదుగుదలకు కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, అవసరమైన సహాయ, సహకారాలు అందిస్తుందన్నారు.

దళవాయి చలపతిరావు కుటుంబంతో మంత్రి సత్యకుమార్

పవన్‌ను సన్మానిస్తున్న మంత్రి

వ్యక్తిగత లాభాల కోసం పాఠశాల జోలికెళ్లొద్దు

ప్రజాశక్తి-చిలమత్తూరు

వ్యక్తిగత లాభాల కోసం పాఠశాలపై పడటం సమంజసం కాదని వెంకటాపురం జడ్పీ హైస్కూల్ సిఎంసి కమిటీ అభిప్రాయపడింది. కొందరు వ్యక్తులు తమ అవసరాల కోసం స్థానిక రైతులను మభ్యపెట్టి పాఠశాల నిర్మాణాన్ని అడ్డుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారన్నారు. పాఠశాల నిర్మాణాన్ని అడ్డుకునేందుకు ప్రయత్నం చేస్తే పిల్లలతో కలిసి పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామన్నారు. రెవెన్యూ అధికారులు రైతులను విచారించి వారిని తప్పుదారి పట్టించిన వారిపై చర్యలు తీసుకోవాలని కమిటీ అభిప్రాయం వ్యక్తం చేసింది. మరి కొందరు మాట్లాడుతూ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను అడ్డుకొని పార్టీకి చెడ్డ పేరు తేవాలని ప్రయత్నం చేస్తున్నారని, పాఠశాల అభివృద్ధి విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా దీనిని రాజకీయం చేయొద్దన్నారు. పంచాయతీ కార్యదర్శి, సర్పంచి అతి ఉత్సాహంతో సాగులో ఉన్నట్లు ఇచ్చిన జనరల్ బాడీ తీర్మానం బోగస్ అన్నారు. అసలు జనరల్ బాడీ జరగకుండానే తీర్మానం చేశారని కొందరు వార్డు మెంబర్లు తెలిపారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎంత వరకైనా పోరాటం కొనసాగుతుందన్నారు. ఈ మేరకు పేరెంట్స్ టీచర్స్ కమిటీ ఆధ్వర్యంలో కార్యాచరణ ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

చిలమత్తూరులో పేరెంట్స్ టీచర్స్ కమిటీకి హాజరైన విద్యార్థులు, వారి తల్లిదండ్రులు

విద్యారంగానికి పెద్దపీట :మున్సిపల్ ఛైర్మన్

ప్రజాశక్తి-హిందూపురం

విద్యాభివృద్ధికి కూటమి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ ఛైర్మన్ డిఈ రమేష్ కుమార్ తో పాటు తెలుగుదేశం పార్టీ నేతలు, విద్యాశాఖ అధికారులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గురువారం పాఠశాలల్లో తల్లిదండ్రుల సమావేశాన్నిపట్టణంలోని అన్ని మున్సిపల్ ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో తల్లిదండ్రుల సమావేశాలను నిర్వహించి విద్యాభివృద్ధికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల గురించి వివరించారు. కొట్నూరు పరిషత్ ఉన్నత పాఠశాల, దుర్గాబాయి దేశ్ ముఖ్ మునిసిపల్ పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు ఉపాధ్యాయులు ఆత్మీయ సమావేశంలో మున్సిపల్ ఛైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున హాజరయ్యారు. అనంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించే బాధ్యత మనందరిదని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మల్లికార్జున గౌడ్, ఎంఈఓలు గంగప్ప, ప్రసన్న లక్ష్మీ, జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నరసింహులు, దుర్గాబాయి దేశ్ ముఖ్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూర్యనారాయణ, విద్యా కమిటీ ఛైర్మన్ లు నవీద్, రెహమాన్, టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ ఛైర్మన్ రమేష్‌కుమార్

మడకశిరలో నేడు ప్రజాసమస్యల పరిష్కారవేదిక

గుడిబండ : మడకశిర పట్టణంలోని మధుగిరి రోడ్డులో ఉన్న ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం ఉదయం 10 గంటలకు ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహిస్తున్నట్లు టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనర్సప్ప తెలిపారు. మండల ప్రజలు సమస్యలపై వినతి పత్రాలు ఇవ్వవచ్చున్నారు.

టిడిపి మండల కన్వీనర్ లక్ష్మీనరసప్ప

చెరుకూరులో ప్రజలకు కరపత్రాలు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

టిడిపి ఆధ్వర్యంలో 'సుపరిపాలనలో తొలిఅడుగు'

ప్రజాశక్తి-రొద్దం

మండలంలో గురువారం టిడిపి నాయకులు సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని జోరు గా నిర్వహించారు. ఇందులో భాగంగా మంత్రి సవిత ఆదేశాల మేరకు మండల నాయకులు వివిధ గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించారు. అలాగే ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ముందుకు సాగారు. ఇందులో భాగంగా ఆర్.మరవపల్లి, నారనాగేపల్లి, చెరుకూరు, తదితర గ్రామాల్లో పర్యటించారు. కార్యక్రమంలో మండల నాయకులు మాధవనాయుడు, కన్వీనర్ నరహరి, చంద్రమౌళి, చిన్నప్పయ్య, వెంకట్రామిరెడ్డి, అశ్వర్థనారాయణ, చిన్నమంతూరు పవన్, సిద్ధన్న, చిరంజీవి, జయరాములు, తదితరులు పాల్గొన్నారు.

తప్పుడు హామీలతో గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం

ప్రజాశక్తి-పెనుకొండ టౌన్

కూటమి ప్రభుత్వం తప్పుడు హామీలు ఇచ్చి గద్దెనెక్కిందని వైసిపి వాల్మీకి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు రామచంద్ర విమర్శించారు. వైసిపి ఆధ్వర్యంలో గురువారం మండలంలోని మునిమడుగు, గుట్టూరు గ్రామాల్లో 'బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ' కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పొగాకు రామచంద్ర ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం విస్మరించిన హామీలను ప్రజలకు తెలియజేశారు. ఇంటికి వంచన పోస్టర్ల ద్వారా క్యూఆర్ కోడ్ స్కాన్ చేసి ప్రభుత్వం ఇవ్వాల్సిన పథకాల లబ్ధి గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్‌రెడ్డి, నాయకులు సూర్యప్రకాష్‌రెడ్డి, బాబు, శ్రీకాంత్‌రెడ్డి, గుట్టూరు సర్పంచి నాగరత్నమ్మ, మలిరెడ్డి, నారాయణస్వామి, పాదయాత్ర నటేశు, కిష్టప్ప, శేఖరప్ప, వెంకటేశులు, తదితరులు పాల్గొన్నారు.


'బాబు ష్యూరిటీ-మోసం గ్యారెంటీ' కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి నాయకులు